

# జలవృక్షం

## నిశాపతి

క్రీ.శ. **2050**

హోస్టన్ నగరంలోని మీనాక్షీ దేవాలయంలో చి॥ వాయుపుత్ర శాతకర్ణికీ, చి॥ల॥సౌ నాన్సీ డ్రేక్‌కీ వివాహం జరుగుతోంది. ఇద్దరూ 'నాసా' సంస్థలోనే పనిచేస్తున్నారు.

వాయుపుత్ర, నాన్సీ రెండున్నర సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు. రెండేళ్ళుగా 'స్టెడీ డేటింగ్' చేస్తున్నారు.

వాయుపుత్ర శాతకర్ణి అమెరికాలో స్థిరపడిన నాలుగోతరం ఆంధ్రుడు. అతని ముత్తాత ఇరవయ్యవ శతాబ్దపు ఆరవ దశకంలో ఆంధ్రా యూనివర్శిటీ నించి సివిలింజినీరింగ్ డిగ్రీ పొంది, అమెరికాకి వచ్చి 'ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరు' గా శాన్‌ఫ్రాన్సిస్కోలో స్థిరపడి, పౌరసత్వం సంపాదించుకున్నాడు. తాతగారు, అప్పుడు 'వైల్డ్‌ఫైర్' లా పాకిపోయిన సాఫ్ట్‌వేర్ రంగంలో అడుగు బెట్టి నిలదొక్కుకున్నాడు. వాయుపుత్ర తండ్రి కాలానికి 'మైక్రోబయాలజీ' కి మహర్దశ వచ్చింది. ఆయన 'జెనెటిక్స్' లో ఎం. ఎస్. చేసి, ఇప్పుడు హైదరాబాదులో రాహుల్ గాంధీ వేదిక్ యూనివర్శిటీలో 'వేదవిజ్ఞానం- జీవరహస్యాలు' అన్న అంశం మీద పిహెచ్‌డీ చేస్తూ, అమెరికన్ పాస్‌పోర్టుతో ఇండియాలో వున్నాడు. ఆయన పేరు ఆనంద సంహిత్.

'నాన్సీ' అమెరికాలో పుట్టి, అమెరికాలో పెరిగిన అచ్చమైన అమెరికన్ యువతి. ఇండియా అంటే ఆమెకు వల్లమాలిన ఆకర్షణ. ఫాసినేషన్. ఉద్యోగం చేస్తూనే 'భారతీయ జీవన విధానం' పై డాక్టరేట్ చేస్తోంది.

ఇద్దరూ ఏడాది క్రితమే పెళ్లి చేసుకోవాలనుకున్నారు. కాని ఏదో సినిమాలో తెలుగు వాళ్ల పెళ్లి తంతు చూసిన నాన్సీ, తనుగూడా 'పూలజడ' వేసుకోనిదే పెళ్లి చేసుకోగూడదని నిర్ణయించుకుంది. అందుకని ఏడాదిపాటు జుట్టు పెంచుకుని యిప్పుడు పెళ్ళికి సిద్ధమైంది.

నాన్సీ, అందమైన కంచిపట్టుచీర కట్టుకుని, ఇండియానించి తెప్పించుకున్న మల్లెపూలతో పూల జడ వేసుకుని పెళ్ళికూతురి ముస్తాబులో దేవ కన్యలా మెరిసిపోతున్నది.

శాస్త్రోక్తంగా జరిగే ఆ పెళ్ళిలో కాశీయాత్ర, సప్తపది, స్థాలీపాకం, అరుంధతీ దర్శనం వగైరా తంతు అంతా వాళ్ళ అమెరికన్ మిత్రులు వింతగా చూస్తూ, పురోహితుణ్ణి అడిగి అర్థం తెలుసుకుంటున్నారు. పెళ్లికూతుర్ని బుట్టలో తీసుకురావడం, మామగారికీ బావగార్లకీ అప్పగింతలు వగైరా ఆచారాలు చూసి నవ్వుకుంటున్నారు. అసలు నాన్సీ ఈ పెళ్లి మరికొంతకాలం వాయిదా వేసి హాయిగా కాలం గడిపి వుండేదే! కాని ఆర్నెల్ల క్రితం జరిగిన సంఘటనలు ఆమెని వీలైనంత త్వరగా పెళ్ళి చేసుకొమ్మని ప్రోత్సహించాయి.

అసలు ఆర్నెల్ల క్రిందట ఏం జరిగిందంటే... ఫ్లాష్‌బ్యాక్ బిగిన్స్.

***

'నాసా' అంగారక గ్రహం మీదికి మనిషిని పంపాలని నిర్ణయించుకుంది. ఇన్ని సంవత్సరాలుగా మారినర్, వైకింగ్ వంటి ఉపగ్రహాలూ, ఇటీవల 'హబుల్ స్పేస్ టెలిస్కోపు' సాయంతో తీసిన ఛాయా చిత్రాలూ- వీటి ద్వారా తెలిసిన సమాచారం ఏ విషయమూ ఇదమిత్థమని తేల్చలేకపోవడం వల్ల, ఇక మనిషిని పంపక తప్పదని 'నాసా' నిర్ణయించుకుంది. వాళ్ళు ఖరారు చేసిన జాబితాలో వాయుపుత్ర పేరూ, నాన్సీ పేరు గూడా వున్నాయి.

ఆ సంగతి తెలీగానే ఇద్దరూ ఎగిరి గంతేశారు.

ఉద్వేగభరితమైన ఆ క్షణాలు కోసం ఎదురు చూస్తూ కాలం గడుపుతున్నారు.

చివరికి, అనుకున్నరోజు రానే వచ్చింది.

అనుకున్న సమయానికి ఒక వ్యోమనౌక 'మార్స్ ప్రోబ్' టీమ్‌ని తీసుకుని కెనడీ స్పేస్ సెంటర్ నించి బైలుదేరింది. దానిపేరు 'శక్తిహస్త'.

టేకాఫ్‌కి కొద్దిసేపు ముందు వాయుపుత్రకి ఇండియా నుండి వాళ్ళ నాన్నగారు చేసిన ఫోన్ కాల్ వచ్చింది. ఆయన ఒక మంత్రం ఉపదేశించి, తన యాత్రలో ఏ అవసరం వచ్చినా ఆ మంత్రం పునశ్చరణ చేసుకోమని వాయుపుత్రకి చెప్పి, ఫోన్ పెట్టేశాడు. వాయుపుత్ర ఆయన సంతృప్తికోసం దాన్ని తన 'సెల్‌ఫోన్'లో లోడ్ చేసుకుని, తరువాత ఆ సంగతే మర్చిపోయాడు.

'శక్తిహస్త' రోదసిని చీల్చుకుంటూ, అనువైన చోట కక్ష్యలో ప్రవేశించి, అంగారకుడి చుట్టూ పరిభ్రమిస్తోంది.

వాయుపుత్ర, నాన్సీ యిద్దరూ శక్తిహస్త కమాండర్‌మాడ్యూల్‌లోనించి మెల్లిగా 'మాడ్యూల్ శాన్‌మార్స్'- ఎమ్మెస్సెమ్ - లోకి మారిపోయారు. మర్సా ల్యాండ్ అయ్యేది అదే! కమాండర్ మాడ్యూల్ 'శక్తిహస్త', వీళ్ళు తిరిగొచ్చే వరకు, అంగారకుడి చుట్టూ గిరికీలు కొడుతూ, నిరీక్షిస్తూంటుంది. రెండు గంటల్లో మార్స్ పై నుండి కావలసిన సమాచారం సేకరించి, వాయుపుత్ర, నాన్సీ, తిరిగి 'శక్తిహస్త' ని చేరుకోవాలి.

'మా డ్యూల్ శాన్‌మార్స్' అంగారకుడి వాతావరణానికి దగ్గరిగా రాగానే, వాయుపుత్ర కళ్ళు ఆనందాశ్చర్యాలతో పెద్దవయ్యాయి. దక్షిణార్ధగోళంలో వున్న అగ్నిపర్వత బిలాలు- చిన్నవీ పెద్దవీ అన్నీ కలిపి- న్యూయార్కులోని ఆకాశ హర్మ్యాల్లా కనువిందు చేశాయి. పునర్నిర్మించిన వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లా, వాటి మధ్య, స్కాపరెల్లి అగ్ని పర్వత బిలం ఎత్తుగా కనిపిస్తోంది. అక్కడక్కడా హఠాత్తుగా మొదలై, పాయలు పాయలుగా చీలిన నదీ ప్రవాహ మార్గాల ఆనవాళ్ళు అతని ముత్తాతల కాలం నించీ వాళ్ళింట్లో మురిపెంగా చెప్పుకునే సప్త గోదావరి సంగమాల్లా వున్నాయ్ అంగారకుడి ఉత్తర ధ్రువ ప్రాంతానికి దగ్గరిగా వున్న శాండ్ డ్యూన్స్ - ఇసుకతిన్నెల్ని చూసి వాయుపుత్ర చిన్న పిల్లాడిలా కేరింతలు కొట్టాడు. విమానంలో ప్రయాణించేటప్పుడు, విమానం కిందిగా తేలాడే 'ఏకిన దూది'లాంటి తెలిమబ్బు పింజెలు గుర్తొచ్చాయతనికి. ఉత్తర ధృవంపై పరుచుకుని వున్న మంచు మేఘం, దక్షిణ ధృవంపై తేలాడే కార్బన్‌డై ఆక్సైడు ధూళి మేఘం, సమర్థుడైన చిత్రకారుడి చేతి వర్ణచిత్రాల్లా కనిపించాయి.

'ఎమ్మెస్సెమ్' అంగారకుడి ఉత్తరార్ధగోళంలో 'కుజమధ్యరేఖ'కి ఇరవై డిగ్రీల ఉత్తర అక్షాంశంలో ల్యాండ్ అయింది.

నాన్సీ మాడ్యూల్‌లోనే కాసేపు విశ్రాంతి తీసుకోమని, వాయుపుత్ర కిందికి దిగాడు. ఒక్కసారి తలపైకెత్తి చూశాడు. తను దిగిన వాహనంపై ఇంగ్లీషు, స్పానిష్ భాషల్లో రాసివున్న సూక్తి కనిపించింది. తొలినాళ్ళ అంతరిక్ష పరిశోధకుడు కాన్‌స్టాటిన్ త్సియెల్‌కొలిస్కీ మాటలు అవి.

"The world is the cradle of mankind. One cannot remain in the cradle for ever" (ఈ భూగోళం మానవ జాతి ఉయ్యాల ఉయ్యాలలోనే శాశ్వతంగా ఎవరూ వుండిపోరు)

వాయుపుత్ర దృష్టి మళ్ళించుకుని చుట్టూ చూశాడు. ఎటు చూసినా చిక్కటి ఎర్రదనం పరుచుకొని వుంది. ఆకాశంలో మర్డర్ జరిగినట్లు లేదూ వాళ్ళ తాతయ్య ఎంతో యిష్టంగా తలుచుకునే సినిమా డైలాగ్ గుర్తొచ్చింది. చుట్టూ నీరవ నిశ్శబ్దం! ఎండ పల్చగా వుంది. కార్బన్‌డై ఆక్సైడు దట్టమైన పొరల్లో ఆకాశాన్ని మేఘంలా కమ్మేసింది. సమయం సాయంత్రం నాలుగు గంటలు కావస్తోంది. భూమికి మల్లే మార్స్ లోనూ రోజుకి ఇరవై నాలుగు గంటలే! అప్పుడే ఆకాశంలో ఓ మూల 'ఫోబోస్' ఉదయించబోతున్నది. ఇంకో రెండు గంటల్లో చీకటి పడుతుంది. ఈ లోపులో తన పని ముగించుకుని 'శక్తిహస్త' ని చేరుకోవాలి.

***

చేతిలో పరికరాల్తో పరిశోధనకి ఉపక్రమిస్తోన్న



టేకాఫ్‌కి కొద్దిసేపు ముందు వాయుపుత్రకి ఇండియా నుండి వాళ్ళ నాన్నగారు చేసిన ఫోన్‌కాల్ వచ్చింది. ఆయన ఒక మంత్రం ఉపదేశించి, తన యాత్రలో ఏ అవసరం వచ్చినా ఆ మంత్రం పునశ్చరణ చేసుకోమని వాయుపుత్రకి చెప్పి, ఫోన్ పెట్టేశాడు. వాయుపుత్ర ఆయన సంతృప్తి కోసం దాన్ని తన 'సెల్‌ఫోన్'లో లోడ్ చేసుకుని, తరువాత ఆ సంగతే మర్చిపోయాడు.

వాయుపుత్రని హఠాత్తుగా ఒక వస్తువు ఆకర్షించింది.

అది ఓ చిన్న మొక్క!

వావ్! అంగారకుడి పై 'వెజిటేషన్' - వృక్షజాతి వుంది. అది తన కంటబడింది!

చేతిలో పని ఆపి, చిన్న 'సొలార్ పవర్డ్ ట్రాలీ' లో చుట్టుపక్కల అంతా తిరిగి చూశాడు. ఎంత దూరం వెళ్ళినా ఎర్రని మెత్తని మట్టే, సమతల ప్రదేశం తప్ప ఒక్క మొక్కగానీ, కనీసం కీటకం గాని కంటపడలేదు.

వాయుపుత్ర వెనక్కి వచ్చి ఆ మొక్కకేసి పరీక్షగా చూశాడు.

మూడే ఆకులు! ఏదో విచిత్రమైన రంగు!

ఎత్తు నాలుగంగుళాలు!

వాయుపుత్ర సంతోషంతో వంగి దాన్ని లాగాడు. మొక్క ఊడిరాలేదు. ఇంకా గట్టిగా లాగాడు. ఊహు! రాలేదు. మొక్క కొంచెం కూడా కదల్లేదు.

ఇంతలో అతని సెల్ మోగింది. అది రింగ్ కాదు. మెసేజ్ కాదు. ఏదో విచిత్రమైన సిగ్నల్. నిజానికి అసలిక్కడ తన సెల్ పనిచెయ్యగూడదు.

ఓ చేత్తో మొక్కని అలాగే పట్టుకుని, రెండో చేత్తో సెల్ తీసి చూశాడు. తండ్రి చెప్పిన మంత్రం 'స్క్రీన్' పై కనబడింది. అసంకల్పితంగా చదివాడు.

''ధరణీ గర్భ సంభూతం విద్యుత్కాంతి సమ ప్రభం
కుమారం శక్తిహస్తం తం మంగళం ప్రణమామ్య హమ్''

అంటూ వెంటనే మొక్క ఊడి చేతులో కొచ్చింది.

వాయుపుత్ర ఆ మొక్కని అసంకల్పితంగా తన కోటు జేబులో దాచేసుకున్నాడు. ఈ మొక్కని తన తండ్రికి బహుమతిగా యివ్వాలి. తనకీ మొక్క దొరికినట్లు ఎవ్వరికీ – ఆఖరికి నాన్సీకి గూడా చెప్పగూడదు. ఆ మంత్రానికి ఈ మొక్కకీ సంబంధం ఏవిటో తన తండ్రి పరిశోధిస్తాడు. వేదిక్ సైన్స్ విభాగంలో నోబెల్ ప్రైజు వచ్చినా రావచ్చు. కొత్తగా ప్రైజు నెలకొల్పినా ఈ విభాగంలో నోబెల్ ప్రైజు పొందిన మొదటి అమెరికన్ పౌరుడు తన తండ్రే కావచ్చు! ఏమో, ఈ మొక్కను డిస్కవర్ చేసిన వాడిగా తనూ నోబెల్ ప్రైజు షేర్ చేసుకోవచ్చు అంతవరకూ ఈ విషయం రహస్యంగా వుంచాలి.

అయితే ఎమ్మెస్సెమ్ కిటికీ అద్దాల్లోంచి బైనాక్యులర్స్‌తో అంగారకుడి అందాలు వీక్షిస్తోన్న నాన్సీ అతను ఏదో వస్తువు తీసుకుని కంగారుగా కోటు జేబులో పెట్టుకోవడం, చూసిందన్న విషయం వాయుపుత్రకి తెలీదు.

యాంత్రికంగా 'శాంపుల్స్' సేకరిస్తూ, రకరకాల 'రీడింగ్స్' నోట్ చేసుకుంటూ ఓ ముప్పావు గంట గడిపాడు వాయుపుత్ర

''నేనూ కింద కొచ్చేస్తున్నా'' అంది నాన్సీ వాకీటాకీలో

''వచ్చెయ్'' అన్నాడు అతను.

వస్తూనే వాయుపుత్రని గట్టిగా కౌగిలించుకుంది నాన్సీ.

''ఏంటీ గుచ్చుకుంటోంది?'' అంది అతని కళ్ళల్లోకి సూటిగా చూస్తూ

వాయుపుత్ర మాట్లాడలేదు.

నాన్సీ తను చూసిన విషయం కాసేపు మర్చిపోయి, ఆ అపురూప ఏకాంతాన్ని ఆనందించడం మొదలెట్టింది.

''షల్ వియ్ మేక్ లవ్?'' అంది హఠాత్తుగా

వాయుపుత్ర కంగారు పడిపోయి

''ఏడిసినట్లుంది. ఇక్కడా?! అసలే అంగారకుడు. ఖర్మగాలి ఇక్కడే కన్సీవ్ అయ్యావంటే మనకి పుట్టే పిల్లాడు చేతిలో పిస్టల్‌తో పుడతాడు'' అన్నాడు వాయుపుత్ర.

''ఏం అన్‌రొమాంటిక్ లవర్‌వి దొరికావయ్యా నాకు'' అంది నాన్సీ నుదురు కొట్టుకుంటూ.

'కోలా'ల్ని అడ్డుపెట్టుకుని, భారత్ లాంటి దేశాలన్నింటిలోని జలవనరుల్నీ, గ్లోబలైజేషన్ పేర తమ అధీనంలోకి తెచ్చుకుని, ఆ దేశాల్ని తమ చెప్పు చేతల్లో వుంచుకోవాలని తలపెట్టిన అమెరికా ప్రభుత్వం నిర్ఘాంతపోయింది. భారత్‌కి తమ అభ్యంతరం తెలియపరిచింది. బ్రిటన్ వంత పాడింది. ప్రపంచ బ్యాంకు ఆంక్షలు విధించింది.

''ఓ నాటీ బ్యూటీ! డ్యూటీ ఫస్ట్'' అన్నాడు వాయుపుత్ర డ్యూటీ విషయం గుర్తు చేయగానే నాన్సీ మిగతా విషయాలన్నీ మర్చిపోయి పనిలోకి దిగింది.

''నేను కొంచెం అలసిపోయాను. మిగతా వివరాలు నువ్వు కలెక్ట్ చెయ్యి. నేను వెళ్లి ఎమ్మెస్సెమ్‌లో చిన్న కునుకు తీస్తాను'' అన్నాడు వాయుపుత్ర

''ఓకే!'' అంది నాన్సీ ముభావంగా

వాయుపుత్ర వెళ్ళి ఎమ్మెస్సెమ్‌లో కూర్చున్నాడు.

***

'శక్తిహస్త' క్షేమంగా భూమికి చేరింది. కెనెడీ స్పేస్ సెంటర్‌లోని శాస్త్రజ్ఞులంతా ఆనందంతో నిట్టూర్చారు. స్వాగత వేడుకలు ఏర్పాటు చేశారు. కొడుకుని చూడ్డానికి సంహిత్ గూడా అమెరికా వచ్చాడు.

ఇంటి కెళ్ళాక తనకి అంగారక గ్రహం మీద ఎదురైన అనుభవాల్ని తండ్రికి చెప్పి ఆ మొక్కని అతనికి జాగ్రత్తగా అందజేశాడు.

సంహిత్ దాన్ని ఇండియా తీసుకెళ్ళి తనుండే యింటి పెరట్లో పాతాడు.

మర్నాడు పొద్దున సంహిత్ ఆ మొక్కకి నీళ్ళు పొయ్యాలని వెళ్ళాడు. అది అప్పుడే ఆరంగుళాల ఎత్తుకి ఎదిగింది. పాదులో బాగా తేమ కనిపించింది.

'రాత్రి మంచు బాగా పడింది కాబోలు'అనుకున్నాడు సంహిత్.

నెల తిరిగే సరికల్లా ఆ మొక్క మనిషంత ఎత్తుగల చెట్టుగా ఎదిగింది. పాదు మొదట్లో తేమ కూడా క్రమంగా హెచ్చుతూ వచ్చింది. చెట్టు బాగా ఎదిగాక దాని ఆకుల వెంట బొట్లుబొట్లుగా, వాన చినుకుల్లా, ఆగకుండా నీరు కారడం సంహిత్ గమనించాడు.

సంహిత్‌కి ఆశ్చర్యం వేసి కొన్ని కొమ్మల్ని ఒక వ్యాక్యూం ఫ్లాస్కులో బిగించి, ఆ ఫ్లాస్కుని చెట్టుకే వేలాడ గట్టాడు. మర్నాడు పొద్దున ఆ ఫ్లాస్కుని లాబ్‌కి తీసికెళ్ళి అందులో వున్న 'కంటెంట్స్'ని పరీక్షించాడు. ఫ్లాస్కునిండా హైడ్రోజన్ వాయువు వుంది!

సంహిత్‌కు కొద్దిగా అర్థంకావడం మొదలెట్టింది.

అంటే, ఈ చెట్టు అన్ని చెట్లలాగా 'ఆక్సిజన్' ను విడుదల చెయ్యడం లేదన్న మాట! ఇది హైడ్రోజన్‌ను విడుదల చేస్తే, అది వాతావరణంలోని ఆక్సిజన్‌తో కలిసి నీరుగా మారుతోంది.

జలవృక్షం!

సంహిత్ ఆలస్యం చెయ్యకుండా ఈ విషయం 'ఇండియన్ సైన్స్ కాంగ్రెస్' కీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికీ తెలియపరిచాడు. ఎటొచ్చీ ఆ మొక్క తనకి ఎలా లభించిందీ మాత్రం చెప్పలేదు.

ప్రభుత్వం ఈ సమాచారాన్ని 'గోపనీయము' అన్న కవర్లలో అన్ని హెడ్డాఫీసులకీ పంపింది. వాళ్ళు అలాంటి కవర్లలోనే తమ కింది ఆఫీసులకీ పంపారు.

ఆ విధంగా ఆ 'రహస్య' సమాచారం దేశమంతటా పాకిపోయింది.

సంహిత్ ఫోన్‌కాల్స్ ఎక్కువయ్యాయి. ఆ మొక్కని సాగు చెయ్యడం గూడా తేలికే! మూడేసి ఆకుల్ని దళంలాగా తుంచి, కాడ భూమిలో పాతితే నెలరోజుల్లో చెట్టు తయారవుతుంది.

'ఇండియన్ సైన్స్ కాంగ్రెస్' నించి ఈ మొక్కపై పరిశోధన చెయ్యమని ఆదేశాలు వచ్చేసరికే ఆ మొక్క దేశమంతా విస్తరించింది.

అయిదుగురున్న కుటుంబానికి సరిపడా నీరు ఓ చిన్న చెట్టు యిస్తుంది. పదిహేను, ఇరవై పెద్ద చెట్లు ఒక ఎకరం వ్యవసాయభూమిలో పంట పండించుకోవడానికి సరిపోతాయి.

ఆర్నెల్లలో దేశంలో నీటి కరువు తీరిపోయింది. రిజర్వాయర్లలో నీళ్ల సముద్రంలోకి వదుల్తున్నారు. కొత్తగా ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం ఎవరూ అడగడం లేదు. రాష్ట్ర ప్రభుత్వాలు జలవృక్షం పెంపకానికి సబ్సిడీలు యివ్వడానికి పోటీ పడ్డాయి. జలవృక్షం నర్సరీ బెడ్స్ పెంచడం ప్రధాన వ్యాపారం అయిపోయింది. రియల్ ఎస్టేట్ బిజినెస్ వెనుకబెట్టింది. ఖాళీ జాగాల్లో యిళ్ళు కట్టుకోవడం కంటె 'నర్సరీ బెడ్స్' పెంచడమే లాభసాటిగా మారింది. నలభయ్యేళ్ళ క్రితం అప్పటి ప్రభుత్వం తలపెట్టిన జలయజ్ఞం పనులు యింకా సాగుతున్నా వాటి మీద యిప్పుడు ఎవరికీ ఆసక్తి లేదు. అవి యింకా సజీవంగా వున్నదల్లా ఒక్క ఎకౌంటెంట్ జనరల్ ఆడిట్ పేరాల్లో మాత్రమే.

మరో ఆర్నెల్లలో, సెక్యూరిటీ చెక్, కస్టమ్స్ వాళ్ళ కళ్ళు గప్పి జలవృక్షం సముద్రాలు దాటి ఆకాశమార్గాన అమెరికా చేరుకుంది.

అమెరికాలో పెద్ద పెద్ద 'కోలా' కంపెనీలు ఉలిక్కిపడ్డాయి.

'కోలా'ల్ని అడ్డుపెట్టుకుని, భారత్ లాంటి దేశాలన్నింటిలోని జలవనరుల్నీ, గ్లోబలైజేషన్ పేర తమ అధీనంలోకి తెచ్చుకుని, ఆ దేశాల్ని తమ చెప్పు చేతల్లో వుంచుకోవాలని తలపెట్టిన అమెరికా ప్రభుత్వం నిర్ఘాంతపోయింది. భారత్‌కి తమ అభ్యంతరం తెలియపరిచింది. బ్రిటన్ వంత పాడింది. ప్రపంచ బ్యాంకు ఆంక్షలు విధించింది.

అయితే సామాన్య ప్రజలకి యివేవీ పట్టలేదు. ప్రతిదేశంలోనూ, ప్రతి యింట్లోనూ ఓ జలవృక్షం మొక్క వెలిసింది. అంతర్జాతీయంగా జలవృక్షం పేరు – జౌలీప్లాంట్– జేవీపీ– అయింది.

***

ఓ ఐదేళ్లు బాగానే గడిచాయి. ప్రపంచమంతా 'సుజలాం సుఫలాం' అయిపోయింది.

కాని క్రమంగా రెండు ప్రధాన సమస్యలు ఎదురయ్యాయి.

ఒకటి. పంటల దిగుబడి బాగా తగ్గిపోయింది.

నీరు ఎంత సమృద్ధిగా వున్నా, ఎన్ని ఎరువులు వేసినా దిగుబడి మాత్రం నానాటికీ తీసికట్టుగా వుంది.

రెండు, జే ఓ ఈ నర్సరీల్లో పనిచేసే కార్మికులు తరచు అస్వస్థతకు గురి అవుతున్నారు డాక్టర్లు ఆ జబ్బు పై పరిశోధనలు చేసి దానికి 'నాన్ స్పెసిఫిక్ జేవీపీ సిండ్రోమ్' అని పేరు మాత్రం పెట్ట గలిగారు.

సంహిత్ డాక్టరేట్ పూర్తి అయ్యాక ఇండియాలోనే చాలా పెద్ద జీతం మీద వేదిక్ యూనివర్శిటీలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నాడు.

ప్రభుత్వం అతన్ని ఈ విషయం పరిశోధించమని కోరింది.



సంహిత్ గ్రామాల్లో కెళ్ళి కొన్ని ఫైల్డ నమూనాలు సేకరించి తెచ్చాడు. ల్యాబ్ లో కూర్చుని వాటిని పరిశీలించడం మొదలెట్టాడు.

వాటి వేళ్ళ దగ్గర మామూలుగా వుండవలసిన నైట్రోజన్ బుడిపెలు లేకపోవడం అతను గమనించాడు. ఎందువలన?

హఠాత్తుగా అతనికి బుర్రలో ఓ మెరుపు మెరిసింది.

గబగబా ఒక జేవీపీ చెట్టు దగ్గరికి వెళ్ళి, కొన్ని ఆకుల్ని కార్బన్‌డై ఆక్సైడుతో నింపిన ఓ గాజు తొట్టెలో పెట్టి సీల్ చేశాడు. ఒక గంట తరువాత చూస్తే ఆ ఆకులు వడలి పోయివున్నాయి. వాటిని కార్బన్ డై ఆక్సైడు తొట్టి నుండి విడుదల చేయగానే అవి తిరిగి నవనవలాడడం ప్రారంభించాయి.

అర్థం అయింది! వాతావరణంలో నైట్రోజన్ అంతా ఏమై పోతుందో అర్థమైంది. మామూలు చెట్లు కార్బన్‌డై ఆక్సైడుని పీల్చుకుని, ఆక్సిజన్‌ని వదిలినట్లు, జేవీపీలు నైట్రోజన్‌ని పీల్చుకుని హైడ్రోజన్‌ని వదుల్తాయి. ఫలితంగా వాతావరణంలో నైట్రోజన్ శాతం తగ్గుతోంది. పంటల దిగుబడి తగ్గిపోతోంది. అంతే కాదు! జేవీపీ విడుదల చేసే హైడ్రోజన్ ఆక్సిజన్‌ను ఉపయోగించుకోవడం వల్ల గాలిలో ఆక్సిజన్ శాతమూ తగ్గిపోతున్నది.

వాతావరణంలో గాలి అంతా కార్బన్‌డై ఆక్సైడు తో నిండి పోతోంది.

అందుకే అస్వస్థతలు.

సంహిత్ తన నివేదిక తయారు చేస్తున్నాడు.

రాస్తూ రాస్తూ వుండగా, మధ్యలో అతని బుర్రలోకి ఓ భయంకరమైన ఆలోచన ప్రవేశించింది.

అంగారక గ్రహాన్ని మనవాళ్ళు 'కుజుడు' అన్నారు. అంటే భూమి నుండి పుట్టినది అని అర్థం. దేనికీ లేనిది, ఆ ఒక్క గ్రహానికే ఎందుకలా పేరు పెట్టివుంటారు?

బహుశా అంగారక గ్రహం భూమి లాగే మొదట్లో ప్రాణికోటి నివసించడానికి అనువుగా వుండేదేమో!

అయితే ఆ ప్రాణికోటి అంతా ఏమయినట్లు?

ఏదో ఓ చెడ్డ క్షణంలో 'జలవృక్షం' మొక్క అంగారకుడిలో ప్రవేశించి, వాతావరణంలోని నైట్రోజన్‌ను, ఆక్సిజన్‌ను అంతా హరించి, దాన్ని మొత్తం కార్బన్‌డై ఆక్సైడుతో నింపేసిందేమో! అందుకే ఇప్పుడు అక్కడ కార్బన్‌డై ఆక్సైడు 95.32 శాతం వుంది. నైట్రోజన్ (2.7%), ఆక్సిజన్ (0.13%) నామమాత్రంగా మిగిలాయి.

అంటే, తన అనాలోచిత కార్యం వల్ల త్వరలో భూగ్రహానికీ అదేగతి పట్టనుందా.

సంహిత్ అపరాధభావనతో వణికిపోయాడు. సిగ్గుతో కుంచించుకుపోయాడు. కొద్దిక్షణాల్లో అవి పట్టుదలగా మారాయి.

ఎలాగైనా ఈ సమస్యకి పరిష్కారం తనే కనుక్కోవాలి!

జలవృక్షం వల్ల కలిగే అనర్థాల్ని ప్రజలందరికీ వివరించి, దాన్ని నాశనం చేయ్యమని ప్రచారం చేస్తే?!

నోవే! ఇది ఆచరణసాధ్యం కాదు.

పూర్వం పాలిథిన్ బ్యాగ్స్ వాడొద్దంటే ఎవరు విన్నారు?

సెల్‌ఫోన్లు హాని చేస్తాయంటే ఎవరు లెక్క బెట్టారు?


చివరికి శాస్త్రజ్ఞులే దిగొచ్చి పాలిథిన్‌ను కరిగించే పదార్థాన్ని కనుక్కున్నారు. సెల్ ఫోన్లవల్ల కలిగే అపాయాలకు నివారణలు కనుక్కున్నారు.

నీళ్ళ కోసం ప్రపంచ యుద్ధం వస్తుందేమో అన్న దశలో ఇంత సులభంగా గుమ్మం ముందు లభించిన ఈ పరిష్కారాన్ని ఎవరు మాత్రం వదులుకుంటారు?

తలలో రకరకాల ఆలోచనలు ముసురుతున్నా, సంహిత్ ప్రభుత్వానికి వాస్తవాలతో నివేదిక పంపాడు. రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి పంపింది. కేంద్రం కంగారుపడిపోయి, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి అత్యవసర సమావేశం ఏర్పాటు చేయించి ఈ సమస్య చర్చించింది. భారత్‌తో సహా శాశ్వత సభ్యత్వం గల దేశాలన్నీ కలిసి ఒకపరిశోధనా సంస్థని ఏర్పాటు చేశాయి. ఆ సంస్థ సమావేశంలో శాస్త్రజ్ఞులంతా ఒక నిర్ణయానికి వచ్చారు. జేవీపీ నిర్మూలించడానికి ఏకైక మార్గం, దాన్ని ఆశించే చీడని ఒకదాన్ని కనిపెట్టాలి. ఆ 'పెస్ట్'ని ప్రజలందరికీ ఉచితంగా పంచాలి. దానికి బాగా ప్రచారం యివ్వాలి.

## తికమక

రొయ్యలకూరనూ, పీతల పులుసునూ బాగా ఇష్టమని చెప్పే ఇషా కొప్పీకర్.. నా ముఖంలో పెళ్లి కళ కనపడుతోందా అంటూ అందరినీ అడుగుతోందిట. ఇంతకీ ఎవర్ని ప్రేమించారు అని అడిగితే నేనా, ప్రేమించడమా అంటూ సమాధానమిస్తోంది. అసలు ఈ ఖల్లాస్ గాళ్‌కు ప్రేమ, పెళ్లి పిచ్చేమైనా పట్టుకున్నాయా అని కొందరంటూంటే, ఇషా మాత్రం నేనెవరినీ ప్రేమించనూ లేదు, పెళ్లిచేసుకోనూ లేదు. అసలు ఇషా ఏం మాట్లాడుతోందో ఎవరికీ అర్థం కావడం లేదు. ఒకసారి వర్మను ఈజ్ వున్నమగాడు అంటూంది, మరోసారి అభిషేక్ బచ్చన్‌ను గట్స్ వున్న మగాడూ అని పొగుడుతుంది. ఇంతకీ ఇషా ఎవరిని ప్రేమించిందో అనేది ఇప్పటికీ అంతుచిక్కని విషయం.




ఏడాది గడిచింది. శాస్త్రజ్ఞుల కృషి ఏ మాత్రమూ ఫలించలేదు. అసలు జలవృక్షం ఏ స్పీషీస్‌కి చెందిందో గూడా ఎవరికీ అంతుబట్టలేదు. మొక్క పీల్చిన నైట్రోజన్. ఏ రసాయనిక చర్య ద్వారా హైడ్రోజన్‌ని విడుదల చేస్తోందో గూడా అర్థంకాలేదు.

ఈ లోపులో ప్రపంచ పరిస్థితులు బాగా దిగజారిపోయాయి. ఎక్కడ చూసినా నీళ్ళు తప్ప ఆహారం దొరకడం లేదు. జనం దొరికిన జంతువుని దొరికినట్లు చంపి తినేస్తున్నారు. అక్కడక్కడా మనుషుల్ని గూడా పీక్కుతింటున్నారు. ఇలాగే కొన్నాళ్ళు గడిస్తే మనిషి నాగరికత, సంస్కృతి అన్నీ మాయమవడమేగాక, అసలుమానవజాతే మిగలదని 'ఆంత్రోపాలజిస్టులు' జోస్యం చెబుతున్నారు

సంహిత్‌కి మొదటిసారి తనపై తనకి అసహ్యం వేసింది. తను తనే కేవలం తనే తన అత్యుత్సాహంతో మానవజాతి వినాశనానికి కారకుడవుతున్నాడు. తనని ఏ చట్టమూ శిక్షించలేకపోవచ్చు. కాని తనకి బ్రతికే హక్కు లేదు. తన నేరానికి తనే శిక్ష విధించుకుంటే, పాపం కొంతయినా పరిహారమవుతుంది.

సంహిత్ పిస్టలు కణతకి గురిపెట్టుకున్నాడు. ట్రిగ్గర్‌పై అతని వేలు బిగిసింది.

***

''నాన్నా!'' అంటూ బిగ్గరగా అరిచాడు వాయుపుత్ర.

''ఏమయింది?'' అంటూ అతన్ని పొదివి పట్టుకుంది, అప్పుడే తన పని ముగించుకుని, ఎమ్మెస్సెమ్‌లోకి అడుగు పెట్టిన నాన్సీ. వాయుపుత్రకి అంతా అయోమయంగా వుంది. ఇదంతా కలాని అప్రయత్నంగా జేబు తడిమి చూసుకున్నాడు. మొక్క చేతికి తగిలింది. అంటే తను మొక్క సేకరించడం నిజం. ఆపైదంతా కల!

''ఏం లేదు, ఏదో చెడ్డకల'' అన్నాడు నాన్సీతో

నాన్సీ అతని భుజాలపై చేతులు వేసి అతని కళ్ళల్లోకి ప్రేమగా చూస్తూ ''నువ్వేదో దాస్తున్నావ్. అదేదో చెప్పేసేయ్. కం క్లీన్' అంది.

వాయుపుత్ర 'బ్రేక్' అయ్యాడు. మొత్తం వివరంగా చెప్పాడు.

నాన్సీ ఆశ్చర్యంగా ''ఏదీ ఆ మొక్క'' అని అడిగింది.

వాయుపుత్ర జేబులోనించి తీసి చూపించాడు.

''అయినా ఇదంతా కలేగదా! ఆ మొక్కకి అలాంటి లక్షణాలు అసలు వున్నాయని నమ్మకం ఏవిటి?'' అంది.

వాయుపుత్ర కాసేపు ఆలోచించి, ఆక్సిజన్ మాస్క్‌లో నుండి కొంచెం ఆక్సిజన్ ఆ మొక్కపై ప్రసరింప జేశాడు. మొక్క నుండి నీరు కారడం మొదలైంది.

''గాడ్! నువ్వు చెప్పింది నిజమే!'' అందా నాన్సీ. కొంచెం ఆగి

''కాని నువ్వు చెప్పినట్లు 'ఎర్త్' లో నీటి కరువుని ఈ మొక్క తీర్చేటట్లయితే, దీన్ని మనం తీసికెళ్ళడమే మంచిది గదా! తరువాత పరిణామాల విషయంలో నీ కల అబద్ధం కావచ్చు. ఒకవేళ నిజమైనా మన శాస్త్ర విజ్ఞానంతో ఆ సవాలుని ఎదుర్కొంటాం'' అంది.

''నువ్వు చెప్పిందే నిజం లెటజ్ టేకిట్'' అన్నాడు వాయుపుత్ర.

''ఓకే'' అని షేక్ హాండ్స్ యిచ్చుకున్నారు.

అప్పుడో విచిత్రం జరిగింది.

అనుకోకుండా తలెత్తిన వాయుపుత్ర కిటికీ అద్దాల్లోంచి కనిపించిన దృశ్యం చూసి అవాక్కయ్యాడు. ఎవరో తీసికెళ్ళినాటినట్లు జలవృక్షం మొక్క యథాస్థానంలో వుంది. జేబు తడుముకున్నాడు లేదు.

వాయుపుత్ర ఎమ్మెస్సెమ్ నించి కిందికి దిగాడు. నాన్సీని గూడా దిగమన్నాడు. ఇద్దరూ కలిసి ఆ మొక్కని పట్టుకున్నారు. వాయుపుత్ర దానికి నమస్కరించి ఆ శ్లోకం మళ్ళీ చదివాడు.

ఈ సారి మొక్క వూడి రాలేదు. కాని చిత్రంగా ఇద్దరి లోనూ ఏదో భావ ప్రసారం అయింది. ఒకరి మొహం ఒకరు చూసుకున్నారు

''నేను ఈ గ్రహానికి చెందిన దాన్ని. భూలోకానికి రాను. నన్ను వదిలేసి వెళ్ళిపో అని వినిపించింది నాకు'' అన్నాడు వాయుపుత్ర.

''నీ దోషం తొలిగిపోయింది. ఆర్నెల్లు దాటకుండా వాయుపుత్రని పెళ్ళిచేసుకో. మీకు పుట్టే పిల్లాడికి 'కుమార్' అని పేరు పెట్టుకో'' అని వినిపించింది నాకు. 'దోషం' అన్నమాట తప్ప అంతా ఇంగ్లీషే! 'దోషం' అంటే ఏమిటి?'' అంది నాన్సీ.

వాళ్ళ ప్రేమ తొలి రోజుల్లో తన తండ్రి అన్నమాటలు గుర్తొచ్చాయి వాయుపుత్రకి.

''ఆ పిల్ల పుట్టిన తేదీ, టైంని బట్టి జాతకం వేశాను. ఆమెకి కుజదోషం వుంది. ఆమెని పెళ్ళాడ్డం నీకు ప్రమాదం. ఆలోచించు. మన శాస్త్రాల్ని బొత్తిగా కొట్టి పారెయ్యకు'' అన్నాడు ఆయన.

వాయుపుత్ర ఆ మాటలు లెక్కపెట్టలేదు.

కుజదోషం గురించి నాన్సీకి చెప్పడం వృధా ప్రయాస అని వాయుపుత్ర నవ్వి ఊరుకున్నాడు. కుజ దర్శనం వల్ల కుజదోషం పోయిందా? ఏమో!

ఆర్నెల్లు తిరక్కుండా పెళ్ళి చేసుకునే విషయంలో మటుకు ఇద్దరూ అంగీకారానికి వచ్చారు. అంటే, వాయుపుత్ర నాన్సీని ఒప్పించాడు.

ఫ్లాష్ బ్యాక్ ఎండ్స్.

***

క్రౌంచ ద్వీపే, రమణక వర్షే, క్రిస్టస్ తిథౌ – ఆల్ఫ్రెడ్ డ్రేక్ పుత్రీం, పాల్ డ్రేక్ పౌత్రీం, జార్జ్ డ్రేక్ ప్రపౌత్రీం, నాన్సీ డ్రేక్ నా మ్నీ కన్యాం...

'ఏవిటీ, పురోహితుడు మళ్ళీ మొదటికి వచ్చాడు!'

అనుకుంటున్నారా? నాన్సీ ఫ్రెండ్స్ కన్యావరణాలు షూట్ చెయ్యడం మర్చిపోయారట. అందుకని మళ్ళీ...

అయినా మనకెందుకు? శుభ్రంగా వెళ్ళి భోంచేసి వచ్చేస్తే ఓ పనైపోతుంది.

ఇహ ఆ తర్వాత కథ కాలిఫోర్నియాకీ, మనం మకాన్‌కీ...

★